

జ్యోతి వెలిగించి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కేయూ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ జ్యోతి



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

చదువుతోపాటు క్రీడలు అవసరం

సుబేదారి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ కళాశాల మైదానంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల క్రీడా పోటీలను ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. క్రీడల వల్ల విద్యార్థుల మధ్య స్నేహభావం పెరుగుతుందన్నారు. కేయూ క్రీడా విభాగం సంచాలకుడు వెంకయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సుబేదారి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ పుల్లా రమేష్, పీడీ భాస్కర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

22న ఉద్యోగ మేళా

కొత్తవాడ, న్యూస్‌టుడే: ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగుల కోసం ఈ నెల 22న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఉమారాణి ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా ములుగురోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో హైదరాబాద్‌కు చెందిన త్రడ్జ్ ఐటీ కంపెనీలో వివిధ హోదాలకు సంబంధించిన ఉద్యోగాలు ఉన్నాయన్నారు. పూర్తి వివరాలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.


అభివృద్ధి సమాహారం... ఓరుగల్లుకు ప్రత్యేకం

ఆదివారం ప్రత్యేకం

కాళోజీ కళాక్షేత్రం

ప్రజాకవికి కళాక్షేత్ర నీరాజనం: పలుకుబడుల కవితలతో ప్రజాకవిగా.. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాతగా పేరొందిన ఓరుగల్లు బిడ్డ కాళోజీ నారాయణరావు స్మారకార్థం నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. హనుమకొండలోని హయగ్రీవాచారి మైదానంలోని 4.2 ఎకరాల స్థలంలో రూ.95 కోట్ల వ్యయంతో రెండు అంతస్తుల్లో భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ కళాక్షేత్రం హైదరాబాద్ రవీంద్రభారతి కన్నా పెద్దది. 1,150 మంది కూర్చునేలా భారీ ఆడిటోరియం ఉంది.

– న్యూస్‌టుడే, వరంగల్ సాంస్కృతికం





రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద నగరం ఓరుగల్లు అన్నింటా అభివృద్ధిలో దూసుకెళ్తోంది. ఇప్పటికే సాగునీటి ప్రాజెక్టులు.. జాతీయ రహదారులు.. ఉపాధి కల్పనకు ఐటీ, వస్త్ర పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయి. పర్యాటకాభివృద్ధి.. థర్మల్ విద్యుత్తు వెలుగులతో వరంగల్ కొత్త శోభను సంతరించుకుంది. రాష్ట్ర స్థాయిలో చెప్పుకోదగిన కీలక ప్రాజెక్టుల పనులు పరుగులు పెడుతున్నాయి. వీటిలో కొన్ని ఓరుగల్లుకే ప్రత్యేకంగా నిలుస్తున్నాయి. వాటి ప్రత్యేకతలపై 'ఈనాడు' ఆదివారం ప్రత్యేక కథనం..

ఈనాడు, మహబూబాబాద్

24/7 గంటల వైద్యం

ఉత్తర తెలంగాణ వాసులకు అత్యంత అధునాతన వైద్యాన్ని 24/7 గంటలు అందించేలా 24 అంతస్తుల్లో ఆసుపత్రి నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న సర్కారు దవాఖానాలన్నింటిలో కన్నా ఇదే పెద్దది. పనులు చివరి దశకు చేరుకున్నాయి. దీని నిర్మాణానికి ప్రభుత్వం రూ. 1200 కోట్లు ఖర్చు చేస్తోంది.



కృత్రిమ జలమార్గాన్ని మోసే వంతెన



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్‌లోని మున్నేరువాగుపై కృత్రిమ జల మార్గాన్ని మోసే అతి పెద్ద వంతెన (అక్విడక్ట్) నిర్మించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం వద్ద నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్‌లోకి తరలించేందుకు మహబూబాబాద్ జిల్లా గార్ల, డోర్నకల్ మండలాల్లోని ఏనిమిది గ్రామాల మీదుగా కాలువ నిర్మాణం చేపడుతున్నారు. మధ్యలో డోర్నకల్ ప్రాంతంలో 10 లక్షల క్యూసెక్కుల నీటితో ప్రవహించే మున్నేరువాగు అడ్డొచ్చింది. దాంతో ఇంజినీరింగ్ అధికారులు అక్కడ 960 మీటర్ల పొడవుతో అక్విడక్టును నిర్మించారు. 73 పిల్లర్లతో 11 మీటర్ల వెడల్పుతో 5.30 మీటర్ల ఎత్తుతో మధ్యలో మూడు వెంట్లతో నిర్మించారు. దీని ద్వారా 4500 క్యూసెక్కుల నీటిని సరఫరా చేయొచ్చని.. ఈ అక్విడక్ట్ పై భాగాన ఇరువైపులా ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు రాకపోకలు సాగించేలా నిర్మించినట్లు ఇంజినీరింగ్ అధికారి రమేశ్‌రెడ్డి తెలిపారు.

– న్యూస్‌టుడే, డోర్నకల్

భూగర్భంలోంచి రైలు



కాజీపేట రైల్వే జంక్షన్ దేశ ఉత్తర, దక్షిణ ప్రాంతాలను కలిపే కీలక కేంద్రం. ఇక్కడ రైళ్ల రద్దీని నివారించడానికి రైల్వే శాఖ వడ్డెపల్లి సమీపంలోని ఉనికిచెర్ల రైల్వేవంతెన వద్ద రూ. 36 కోట్లతో సొరంగం(రేల్ అండర్ రేల్) ను నిర్మించింది. హసన్‌పర్తి రోడ్ రైల్వే స్టేషన్ మీదుగా కాజీపేటకు వస్తుంటే 260 మీటర్ల మేర ఈ భూగర్భ రైలు మార్గం ఉంటుంది. దీంతో విశాఖ నుంచి అరకు, పుణె నుంచి ముంబయి వెళ్తుండగా ఎత్తైన పర్వతాల మీద రైలు టన్నెల్‌లోంచి ప్రయాణం చేసిన అనుభూతిని ప్రయాణికులు పొందుతున్నారు. సొరంగం గుండా కాజీపేట వైపునకు వచ్చే రైలు, దాని పైనుంచి వరంగల్‌వైపు వెళ్లు రైలు ఒకేసారి ప్రయాణం చేయొచ్చు. దీంతో బల్లార్ష నుంచి కాజీపేట వైపునకు వచ్చే రైళ్లకు క్రాసింగ్ సమస్య తీరింది. బల్లార్ష మార్గం నుంచి కాజీపేటకు వచ్చే రైళ్లు మాత్రమే సొరంగం నుంచి వస్తాయి. ఇందులో ప్రయాణం చేయడానికి చాలా మంది ఆసక్తి చూపుతున్నారు.

– న్యూస్‌టుడే, కాజీపేట

పులికి స్వాగతం



రాష్ట్రంలో కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నాయి. వాటి మాదిరిగానే ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోదావరి లోయను అనుకుని ఉన్న ఏటూరునాగారం, పాకాల అభయారణ్యాలున్నాయి. గోదావరి అవతలి వైపున మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల పరిధిలోని దట్టమైన అడవుల నుంచి మన ప్రాంతానికి గతంలో పులులు సంచరించాయి. కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల పంప్‌హౌజ్ వద్ద గోదావరి కేవలం కిలో మీటరు వెడల్పుతో ప్రవహిస్తుంది. పులులు అటుఇటు సంచరించడానికి ఇది సరైన మార్గం. ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా అటవీ మార్గాల ద్వారా రాష్ట్రంలోని సరిహద్దుల్లో ప్రవేశించి ఈ ప్రాంత అడవుల్లోని నిర్జన ప్రదేశాల్లో సంచరిస్తోంది. ఈ నేపథ్యంలో ఏటూరునాగారం, పాకాల అభయారణ్యాలను కలుపుకొని టైగర్ జోన్ ఏర్పాటు చేయాలని అటవీశాఖ నిర్ణయించింది.

– న్యూస్‌టుడే, ఏటూరునాగారం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



భూమిని పరిశీలించేందుకు వెళుతున్న ఎస్సీ, ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఆర్డీఓ కృష్ణవేణి, అధికారులు

ఎనుమాముల మార్కెట్, న్యూస్‌టుడే: వరంగల్ కొత్తపేట సర్వే నెంబరు 280, 281, 282, 307/1లలోని ఎస్సారెస్పీకి చెందిన భూమి ఆక్రమణకు గురవుతుందని కొందరు ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కమిషన్ ఛైర్మన్, సభ్యులు స్థానిక అధికారులతో కలిసి ఆక్రమణకు గురైన స్థలాన్ని శనివారం పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొత్తపేటలోని సుమారు 30గుంటల ఎస్సారెస్పీ భూమిలో అదే ప్రాంతానికి చెందిన అనిమిరెడ్డి రవీందర్‌రెడ్డి, అనిమిరెడ్డి పాపిరెడ్డి చేపల పెంపకం కోసం మట్టి తవ్వాలని మాజీ సర్పంచి ములుగూరి ఆనందంతో రూ.32 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఎస్సారెస్పీ పరిధిలోని భూమిలో మట్టి తవ్వే క్రమంలో.. అప్పటి ఎస్సారెస్పీ అధికారి.. రవీందర్‌రెడ్డి, ఆనందంపై స్థానిక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయగా.. క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. అనంతరం కేసు విషయంలో రవీందర్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారుల సహకారంతో బెదిరింపులకు దిగుతూ.. తనకు చెందిన 38 గుంటల భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని.. ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడుతున్నారని రవీందర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు 2023లో ఆనందం ఫిర్యాదు చేశారు. శనివారం ఆర్డీవో కృష్ణవేణి, మామునూరు ఏసీపీ తిరుపతి, తహసీల్దార్ ఇక్బాల్‌తో కలిసి ఎస్సారెస్పీ భూమిని కమిషన్ ఛైర్మన్ పరిశీలించారు. కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

TO-LET

Commercial space for Rent 1st Floor 2000 sft Doctors lane Kakaji Colony Near Hanumakonda Bus Stop.

Suitable for **Doctor's Clinic**

Contact:9985955558 9885288388

తడి చెత్తను ఎరువుగా మార్చేద్దాం!

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆధునిక, శాస్త్రీయ పద్ధతులతో తడి చెత్తను ఎరువుగా మార్చేద్దామని, ఈ కార్యక్రమంలో నగర పౌరులు భాగస్వాములు కావాలని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా(అస్కీ) సహకారంతో వరంగల్ మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం వరంగల్ రంగంపేటలోని వేంకటేశ్వర గార్డెన్స్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ, 'బల్క్ ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ టెక్నాలజీ అండ్ ప్రాసెస్' ఎక్స్ పో జరిగింది. పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సదస్సు ప్రారంభించారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ నుంచి పలు ప్రైవేటు కంపెనీలు స్టాళ్లు ఏర్పాటు చేశాయి. తక్కువ ఖర్చుతో తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చడం ఎలా? అనే దానిపై దృశ్యరూప ప్రదర్శన ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎస్ఈలు రాజయ్య, ప్రవీణ్‌చంద్ర, ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజిరెడ్డి, ఆరోగ్యాధికారి డా.రాజేష్, బయాలజిస్టు మాధవరెడ్డి, సెక్రటరీ విజయలక్ష్మి, ఉప కమిషనర్లు కృష్ణారెడ్డి, ప్రసన్నరాణి, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

● పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్‌ను స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దాలంటే పౌరుల భాగస్వామ్యం కీలకమన్నారు. హోటళ్లు, హాస్టళ్లు, అపార్టుమెంట్లు, ఆసుపత్రుల నుంచి వచ్చే తడి చెత్తను శుద్ధి చేసేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలన్నారు.



ఘన వ్యర్థాల 'ఎక్స్ పో'ను ప్రారంభిస్తున్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, చిత్రంలో మేయర్ సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ

● మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. నగరంలోని 66 డివిజన్లలో నిత్యం 230 టన్నుల బల్క్ ఆర్గానిక్ వ్యర్థాలు వెలువడుతున్నాయని, వీటిని ఆధునిక పద్ధతులు, యంత్రాల ద్వారా శుద్ధి చేసే విధానాన్ని అమలు చేస్తామన్నారు. ఆర్గానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేస్తామన్నారు.

● ఆర్గానిక్ వ్యర్థాలు ఇళ్లలోనే ఎరువుగా మార్చే పద్ధతిపై ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, వర్మీ కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేస్తామని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.

తప్పుల తడకగా మెరిట్ జాబితా

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: జిల్లా వైద్యఆరోగ్యశాఖ పరిధిలో పల్లె దవాఖానాల్లో వైద్యులతో పాటు స్టాఫ్‌నర్సుల నియామకాల కోసం తయారు చేసిన మెరిట్ జాబితాలో అవకతవకలు చోటుచేసుకోవడంపై జిల్లా పాలనాధికారి డా.సత్యశారద ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పార్లమెంట్ ఎన్నికలకు ముందు జిల్లాలోని పల్లె దవాఖానాల్లో కాంట్రాక్టు పద్ధతిపై వైద్యులు, సుమారు 15 మంది స్టాఫ్‌నర్సుల భర్తీకి ప్రకటన ఇవ్వగా.. వందలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల కోడ్‌తో ప్రక్రియ వాయిదా పడగా, ఇన్నాళ్లకు మెరిట్ జాబితాను విడుదల చేశారు. శనివారం హనుమకొండలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో డీఎంహెచ్‌ఓ డా.వెంకటరమణ ఆధ్వర్యంలో ముఖాముఖి నిర్వహించారు. అయితే స్టాఫ్‌నర్సుల మెరిట్ జాబితాపై అభ్యర్థులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని ఓ డాటా ఎంట్రీ ఆపరేటర్ ముందుగానే మెరిట్ జాబితాలోని పేర్లను అభ్యర్థులకు చేరవేశారన్న అభియోగాలు రావడంతో జిల్లా పాలనాధికారి డా.సత్యశారద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. సదరు ఆపరేటర్‌ను పిలిపించి మందలించడంతో పాటు అప్పటి వరకు జరిగిన ముఖాముఖి రద్దు చేయాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. దీంతో పాటు డీఎంహెచ్‌ఓ కార్యాలయం సూపరింటెండెంట్ అనిల్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రజనీకాంత్‌లకు మెమోలు జారీ చేశారు. మరో జాబితా తయారు చేశాక.. తదుపరి ప్రక్రియ చేపట్టాలన్నారు. దీంతో ముఖాముఖి వాయిదా వేస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ ప్రకటించారు. త్వరలో మళ్లీ నిర్వహించే తేదీని తెలియజేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.



మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ డా.వెంకటరమణ

WANTED

- Abroad Counsellors for USA, UK, Australia
- RECEPTIONIST
- TELECALLERS

INTERVIEW

@ 21st Oct 24, from 10 am onwards

1st Floor, Ananda Nilayam, Behind Police Parade Grounds, Naimnagar, Hanamkonda.

Cont: 9908432153

ముగిసిన సంశోధిని-2024 ఫెస్ట్



ముగింపు వేడుకలో అధ్యాపకులతో విద్యార్థులు

భీమారం, న్యూస్‌టుడే: హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజిం (సంశోధిని-2024) ఫెస్ట్ శనివారం సాయంత్రంతో ముగిసింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. సరిహద్దులు దాటిన ఆవిష్కరణ అనే ఇతివృత్తానికి సంబంధించి సంశోధిని-24ను ఉత్తమ రీతిలో నిర్వహించినట్లు చెప్పారు. ఈసాంకేతిక ఫెస్ట్‌లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన ప్రతిభను కనబర్చినట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఇన్నోవేషన్, ట్రెజర్ హంట్‌తో పాటు 70కి పైగా సాంకేతిక కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించినట్లు తెలిపారు. ఫెస్ట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.శ్రీలత మాట్లాడుతూ ఈసింపోజియం విద్యార్థి సమాజానికి ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. కార్యక్రమంలో ఎం.నరసింహారావు, టి.మధుకర్‌రెడ్డి, ఎస్.సునీల్ ప్రతాప్‌రెడ్డి, బి.విజయ్‌కుమార్, డి.ప్రభాకరాచారి, విద్యార్థి చాప్టర్ ప్రెసిడెంట్ ఎ.అభిచరణ్, టెక్నికల్ క్లబ్ విద్యార్థి ప్రతినిధులు నిషాత్ సుల్తానా, వి.సిద్ధార్థ, అధ్యాపకులు పాల్గొన్నారు.

రూ.లక్షలు వెచ్చించారు.. మూలన పడేశారు!

నర్సంపేట మున్సిపాలిటీని నిధుల లేమి వేధిస్తోంది. అడుగడుగునా అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. నిధులు లేక కొన్ని పనులు అసంపూర్తిగా వదిలేశారు.. రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన విలువైన సామగ్రి ఎండకు ఎండుతూ.. వర్షానికి తడుస్తూ దెబ్బతింటున్నాయి.. ప్రజాప్రతినిధులు మేల్కొని అసంపూర్తి పనుల పూర్తికి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు. – నర్సంపేట, న్యూస్‌టుడే



సిటిజన్స్ క్లబ్‌లోని ఓ గదిలో వీధిలైట్లు, కరెంటు పరికరాలు

ఇదీ పరిస్థితి..

● ఇళ్ల నుంచి రోజూ చెత్త సేకరించే రెండు ట్రాలీ ఆటోలను మరమ్మతుల కోసం మడికొండ షోరూంకు పంపారు. నిధులు లేక రూ.1.6 లక్షల బిల్లు చెల్లించకపోవడంతో మూడు నెలలుగా ట్రాలీ ఆటోలు షోరూంలోనే ఉన్నాయి. దీంతో పట్టణలో చెత్త సేకరణ నత్తనడకన సాగుతోంది.

● పట్టణంలోని మాదన్నపేట మార్గాన్ని విస్తరించి ఆ రోడ్డులో విభాగిని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కోసం రూ.లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన సెంట్రల్ లైటింగ్ విద్యుత్తు స్తంభాలు, వాటికి సంబంధించిన బొంగులు, కేబుల్, స్విచ్‌బోర్డులు, లైట్లు ఇతర పరికరాలు వృథాగా మూలనపడి ఉన్నాయి. మూడేళ్లుగా ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ పాడవుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఆరుబయట వృథాగా పడి ఉన్న విలువైన స్తంభాలు పెట్టిన చోటనే మాయమైపోతున్నాయి.

ఎప్పుడు తెచ్చారంటే..

నర్సంపేట పట్టణంలో వరంగల్ మార్గం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు, జయలక్ష్మి కూడలి నుంచి పాకాల రోడ్డులో ఎస్‌బీఐ దాకా, నెక్కొండ మార్గంలో అతిథిగృహం నుంచి పెట్రోల్ బంకు దాకా డబుల్ విభాగినులు, గ్రిల్స్, ద్వారకాపేట మార్గంలో సింగిల్ విభాగిని సెంట్రల్ లైటింగ్ కోసం 2021లో గత ప్రభుత్వం తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీయూఎఫ్ఐడీసీ)నుంచి రూ.1.90 కోట్లు మంజూరు చేసింది. హైదరాబాద్‌కు చెందిన సంస్థ టెండర్ దక్కించుకుని సెంట్రల్ లైటింగ్ విద్యుత్తు స్తంభాలు, బొంగులు, కేబుల్, లైట్లు ఇతర పరికరాలు తెప్పించారు. ప్రధాన మార్గాల్లో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి కాగా మాదన్నపేట మార్గంలో సెంట్రల్ లైటింగ్ పనుల స్తంభాలు, కేబుల్ ఇతర సామగ్రి సిటిజన్స్ క్లబ్‌లో మూలన పడేశారు.

రోడ్డు విస్తరణ చేయకుండా

ఇరుకుగా ఉన్న మాదన్నపేట మార్గాన్ని విస్తరించి పోలీస్‌స్టేషన్ ఎదుట నుంచి హిందూ శ్మశానవాటిక దాకా విభాగిని సెంట్రల్ లైటింగ్ పనులు చేయాలని నిశ్చయించారు. రహదారి విస్తరణ పనులకు అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రోడ్డుకు రెండు వైపులా ఉన్న దుకాణదారులు, భవన యజమానులు అభ్యంతరం చెప్పడంతో విస్తరణ పనులు నిలిచి పోయాయి. దీంతో సెంట్రల్ లైటింగ్ విద్యుత్తు స్తంభాలు, కేబుల్, లైట్లు, బొంగులు మూడేళ్లుగా వృథాగా మూలనపడి పాడవుతున్నాయి. కమీషన్ల కోసం రోడ్డు విస్తరణ చేయకుండా లక్షల రూపాయలు వెచ్చించి సామగ్రి కొనుగోలు చేయడం విమర్శలకు తావిస్తోంది. ఓ ప్రజాప్రతినిధి ఈ సామగ్రి తనదని చెబుతూ తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

కార్యాలయానికి తరలిస్తాం

- రాజేశ్, పుర ఏఈ, నర్సంపేట

సిటిజన్స్ క్లబ్‌లో ఉన్న సెంట్రల్ లైటింగ్ స్తంభాలు, కేబుల్, లైట్లు, విద్యుత్తు పరికరాలను మున్సిపల్ కార్యాలయానికి తరలించి నిల్వ చేస్తాం. పుర నిధులు వెచ్చించి తెచ్చిన సామగ్రిని జాగ్రత్తగా భద్రపరుస్తాం.

యశోద హాస్పిటల్స్

యశోద మెడికల్ సెంటర్

1వ అంతస్థు, జై గోవింద్ కాంప్లెక్స్, ఎస్‌బిఐ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ

సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
న్యూరాలజీ కన్సల్టేషన్ : పక్షవాతము, ఎపిలెప్సీ (మూర్ఛ), తలనొప్పి, మైగ్రేన్, మెడ / వెన్ను నొప్పి, మతిమరుపు, పార్కిన్ సన్స్, నరాల బలహీనతలు, వణుకు/ నడక ఇబ్బంది,మెదడుకు సంబంధించిన ఇతర జబ్బులు	డా॥ శివరామ్ రావు కె MBBS (Osmania), MD (Manipal), DM (NIMS) కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	22-10-2024 4వ మంగళవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
రక్త సంబంధిత వ్యాధులు: ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, మైలోమా, రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు అన్ని రకాల బ్లెడ్ కాన్సర్ సంబంధిత వ్యాధులు	డా॥ శివ కుమార్ కె MBBS, DNB (Gen Medicine), DNB (Hematology) అసోసియేట్ కన్సల్టెంట్ హెమటాలజీ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ బచ్చు హరికృష్ణ MBBS, DOrtho, DNB(Ortho), FARS, Fellowship in Arthroscopy కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
క్యాన్సర్ వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్ మరియు పోస్టేట్ కాన్సర్	డా॥ హేమంత్ ఉదయరాజు MS (General Surgery), MCh (Surgical Oncology), DNB (Surgical Oncology) డైరెక్టర్ ఆంకాలజి & మినిమల్ యాక్సిస్ ఆంకో సర్జరీ & రోబోటిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	23-10-2024 4వ బుధవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
గ్యాస్ట్రో వ్యాధులకు కన్సల్టేషన్: పిత్తాశయ రాళ్ళు, అల్సరు, పైల్స్, ఫిస్టులా, కాలేయము, ప్యాంక్రియాస్, హెర్నియా మరియు పేగు క్యాన్సర్ సమస్యలు	డా॥ వంశీ ఓ MBBS, DNB, M.Ch, MNAMS (Orthopaedic Surgery) అసోసియేట్ కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటెరాలజి యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	24-10-2024 4వ గురువారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
ఆర్థోపెడిక్ / కీళ్ళమార్పిడి కన్సల్టేషన్: మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	డా॥ నితీష్ భాన్ MBBS, DNB, MCh, MNAMS (Orthopaedic Surgery), Fellow MIS Joint Replacement, Arthroscopy & Advanced Reconstruction సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్ యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీ	
వెన్నెముక వ్యాధులకు కన్సల్టేషన్: నడుము నొప్పి, మెడ నొప్పి, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు, నరం ఒత్తిడి సమస్యలు వెన్నెముక (ఫ్యాక్చర్ ట్రీట్‌మెంట్స్), పార్శ్వగూని చికిత్స(స్కోలియోసిస్ సర్జరీ), వెన్నెముక ఇన్‌ఫెక్షన్, అడ్వాన్స్‌డ్ స్పైనల్ టెక్నిక్స్	డా॥ వంశీ కృష్ణ వర్మ పి MS (Orthopaedics) Fellowship In Spine Surgery (Sweden) Fellowship in Spine Surgery (France) సీనియర్ కన్సల్టెంట్ స్పైన్ సర్జన్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
కిడ్నీ వ్యాధులకు కన్సల్టేషన్: కిడ్నీ మార్పిడి అవసరం ఉన్న వాళ్ళు, డయాబెటిస్ వల్ల వచ్చే కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులలో మూత్రపిండాల సమస్యలు, కానిక్ & అక్యూట్ కిడ్నీ వ్యాధి సమస్యలు, హీమోడయాలసిస్ మరియు పెరిటోనియల్ డయాలసిస్ సమస్యలు	డా॥ అరుణ్ కుమార్ పొన్న MD, DM Nephrology (Osm) Fellowship in Clinical (Dialysis, Transplant) & Critical Care Nephrology, American Hypertension Society Certified Specialist - Ottawa, Canada కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సోమాజిగూడ	25-10-2024 4వ శుక్రవారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు
ఊపిరితిత్తుల వ్యాధులకు కన్సల్టేషన్: దీర్ఘకాలిక దగ్గు,శ్వాసలో గురక, శ్వాస తీసుకోవటంలో కష్టం, టిబి (క్షయ), ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఆస్తమా, అలర్జీ మరియు సిఓపిడి	డా॥ సాయి రెడ్డి MD, FCCP, FAPSR (Pulmonology) కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	
క్యాన్సర్‌వ్యాధులకు కన్సల్టేషన్: మానని పుండ్లు, రొమ్ములో కణతులు, గర్భసంచి కాన్సర్, థైరాయిడ్ కాన్సర్, జీర్ణకోశ కాన్సర్, రెక్టమ్ కాన్సర్, నోటి కాన్సర్, గొంతు కాన్సర్ మరియు పోస్టేట్ కాన్సర్	డా॥ భరత్ ఎ వాస్వాని MD, DM (Medical Oncology), MRCP-UK(Medical Oncology) ECMO, PDCR కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ & హెమటాలజిస్ట్ యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్	26-10-2024 4వ శనివారం ఉదయం10 గం॥ నుండి మధ్యాహ్నం 3 గం॥ వరకు

అపాయింట్‌మెంట్ కొరకు: 0870 - 2427777 | 2447778 | 2447779 | 707 570 4542

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ప్రారంభం



జ్యోతి వెలిగించి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, పాలనాధికారి డా.సత్యశారద

వరంగల్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ 2024-25 బాలికల క్రీడా పోటీలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా పాలనాధికారి డా. సత్యశారద శనివారం ప్రారంభించారు. వరంగల్ రెడ్డి పాలెంలోని ఇన్ఫాంట్ జీసస్ కాన్వెంట్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో 2శాతం క్రీడల కోటా కింద రిజర్వేషన్ అమలు చేస్తున్నామన్నారు. అనంతరం సాఫ్ట్‌బాల్ ఆడి.. క్రీడాకారులను ఉత్తేజపరిచారు. జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ.. క్రీడలతో నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. వరంగల్ సాఫ్ట్‌బాల్ సంఘం కార్యదర్శి పూజారి అశోక్‌బాబు, రాష్ట్ర ఒలింపిక్ సంఘం అబ్జర్వర్ ఎండీ అజీజ్‌ఖాన్, కార్యదర్శి కైలాశ్ యాదవ్, డీవైఎస్‌ఓ సత్యవాణి, పాఠశాల ప్రిన్సిపల్ మరియమ్మ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవివాహితులకు సువర్ణావకాశం

● నేడు అన్ని కులాల వధూవరులకు 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ ఉచిత నమోదు కార్యక్రమం



జనగామ, న్యూస్‌టుడే: తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు' పెళ్లిపందిరి.నెట్ అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. జనగామలోని శ్రీ నృకేశవ స్వామి దేవాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు ఆదివారం (అక్టోబరు 20) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా నమోదు చేసుకోవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్లను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు దిగిన పేర్కొన్న వాట్సప్ ఫోన్ నెంబర్లకు పంపవచ్చు. మరిన్ని వివరాలకు 8374445190, 8008002165 ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు.

అందరి సహకారంతో కేయూ అభివృద్ధికి కృషి



ఉప కులపతిగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

విద్యారణ్యపురి, న్యూస్‌టుడే: అందరి సహకారంతో కాకతీయ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసుకుందామని నూతన ఉప కులపతి ఆచార్య కర్నాటి ప్రతాప్‌రెడ్డి అన్నారు. 15వ ఉప కులపతిగా నియమితులైన ఆయన శనివారం యూనివర్సిటీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. పాలక మండలి సభ్యులు బి.రమ, సుదర్శన్, సుకుమారి, నవీన్, రాజు, సురేందర్, దూరవిద్య సంచాలకుడు ఆచార్య వి.రామచంద్రం, పలువురు డీన్‌లు, ప్రిన్సిపాళ్లు, వివిధ విభాగాల అధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సింగరేణిలో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ఎంపిక

● తమ్ముడి స్ఫూర్తితో ఉద్యోగసాధన



ఉదయ్ కుమార్

రఘునాథపల్లి, న్యూస్‌టుడే: రఘునాథపల్లికి చెందిన ఉదయ్ కుమార్ సింగరేణిలో మేనేజ్‌మెంట్ ట్రైనీ(పర్సనల్) ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆయన తమ్ముడు ప్రణయ్ కుమార్ గతేడాది సివిల్స్ సాధించి ఐఏఎస్ ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారు. తమ్ముడి స్ఫూర్తితో అన్న సింగరేణిలో ఉద్యోగం సాధించడంపై పలువురు ప్రశంసిస్తున్నారు. ఉదయ్ కుమార్ ఎంబీఏ వరకు చదివారు. సింగరేణిలో ఈ ఏడాది జులై 21న నిర్వహించిన మేనేజ్‌మెంట్ ట్రైనీ ఉద్యోగ పరీక్షలకు హాజరయ్యారు. ఈ నెల 18న ఫలితాలు రాగా ఉద్యోగానికి ఎంపికయ్యారు. కటిక పేదరికాన్ని అనుభవిస్తూ పిల్లలను చదివించారు హైదరాబాద్‌కు వలస వెళ్లిన వారి తల్లిదండ్రులు ప్రభాకర్, లక్ష్మి ఆనందంలో మునిగారు. వారు 'న్యూస్‌టుడే' తో మాట్లాడుతూ ప్రేమ వివాహం చేసుకున్న తాము కుటుంబ సభ్యుల బహిష్కారణకు గురై.. బతుకు జీవుడా అంటూ వెళ్లి తోచిన పనులు చేసి పిల్లలను చదివించుకున్నామని చెప్పారు. మరో కుమారుడు ప్రదీప్‌కుమార్ ఎల్ఎల్‌బీ చదువుతున్నారు, కూతురు మౌనిశ్రీ పీజీ పూర్తి చేసిందని తెలిపారు. వారు కూడా ఉన్నతోద్యోగాలు సాధించే దిశగా శ్రమిస్తున్నారని తెలిపారు. తమ కష్టాలను చూసిన ముగ్గురు కుమారులు, కూతురు అహర్నిశలు శ్రమించి ఒక్కొక్కరుగా ప్రయోజకులు అవుతుండడంతో తమ జీవితం ధన్యమవుతోందని వివరించారు.

చికెన్ ధరలు (కిలో వెల రూపాయల్లో)	వెన్‌కాబ్
ఫాం:	120
రిటైల్:	142
డ్రెస్డ్:	206
స్కిన్‌లెస్:	234



ఆ పాఠశాలకు నలుగురు ఉపాధ్యాయుల సర్దుబాటు



ప్రధానోపాధ్యాయురాలితో విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకుంటున్న డీఈవో డి.వాసంతి

ఈనాడు కథనానికి స్పందన

భీమదేవరపల్లి, న్యూస్‌టుడే: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు విద్యాశాఖ అధికారులు నలుగురు ఉపాధ్యాయులను డిప్యుటేషన్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక పోవడంతో '526 మంది విద్యార్థులకు.. ముగ్గురే ప్రభుత్వ ఉపాధ్యాయులు' శీర్షికన శనివారం 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి రాష్ట్ర విద్యాశాఖ అధికారులు స్పందించారు. వారి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారిణి డి.వాసంతి పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల వివరాలను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు రజితను అడిగి తెలుసుకున్నారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలో 181 మంది, 1 నుంచి 5వ తరగతి వరకు 345 మంది విద్యార్థులు ఉన్నట్లు చెప్పడంతో మండలంలో తక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల నుంచి నలుగురు ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.











EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tippers for Sale. 2015 & 2018 & 2023 also. RMC Plant, 3 Transit Mixers. Call/ WhatsApp: 8008344544.

BUSINESS SERVICES

మా ఇంటి వంట మీ ఇంట ప్రతీరోజు బ్రేక్‌ఫాస్ట్, లంచ్, డిన్నర్ మీ ఇంటికి సప్లై చేయబడును. ఒక్కరికి నెలకి కేవలం 6000/- మాత్రమే డెలవరీ ఉచితం. Ph.No. 8143206429.

WANTED DEALERS/AGENTS

Mahendra Detergent Liquid 1) Dish Wash 2) Floor Cleaner 3) Toilet Cleaner (Best Quality) జిల్లాల వారిగా డీలర్స్ కావలెను. ✆ 8142182814.

BUSINESS OFFER

Need Partners and Freelance Executives to promote the courses of Prestigious Edutech Company. Pls Mail ur Details/ Resume to hnkhub@gmail.com.

FOR SALE

HNK ఏకశిలాపార్క్‌కు దగ్గరలో Prime లొకేషన్‌లో Modern Food Court స్టాల్స్ & ఫర్నీచర్‌తో సహా మంచి రన్నింగ్ కండీషన్ గల Food Court అమ్మబడును/ లీజుకు ఇవ్వబడును. సంప్ర: 9949553514.

BUILDING CONSTRUCTION

WATER PROOFING

రూఫ్ స్లాబ్, సైడ్ వాల్స్, ట్యాంక్స్, బాత్రూమ్స్, బిల్డింగ్ లీకేజీ సమస్యలను కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం॥ గ్యారెంటీతో బాగు చేయబడును. Ph: 9391324850.

EDUCATION

DISTANCE EDUCATION

రెగ్యులర్ & డిస్టెన్స్ గైడెన్స్: డిగ్రీ PG, B.Tech, డిప్లొమా, D & B-ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc(నర్సింగ్), GNM. Ph: 8866977112, 339

FINANCIAL SERVICES

TVS క్రెడిట్ సర్వీసెస్ లి.లో యూజ్‌డ్ కార్స్, రిఫైనాన్స్ & బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫర్ లోన్స్ అతి తక్కువ వడ్డీ రేటులో ఇవ్వబడును. అతి తక్కువ డాక్యుమెంటేషన్. సెల్: 91001 11717, 91009 88506.

HEALTH & CARE

HOMEOPATHY

అంజనా హోమియో క్లినిక్ డా॥ పావుశెట్టి శ్రీధర్. హోమియో ఫిజిషియన్ న్యూబస్టాండ్, బాలసముద్రం రోడ్, ఫైర్ స్టేషన్ ఎదురుగా హన్మకొండ. సంప్రదించండి: 9959638214.

PERSONAL CLASSIFIEDS

LOST

సర్టిఫికెట్ పోయినది

నేను అనగా గంపల్లాపల్లి ఉదయ్ తేజ, S/o. గంపల్లాపల్లి మల్లయ్య, నివాసం: 23-6-129/39, దుర్గాదేవి కాలనీ, హంటర్ రోడ్, హనుమకొండ, తేది: 15-10-2024 రోజున మా నివాసం శ్యామ్‌పేట నుంచి హనుమకొండలో నేను చదివే మాస్టర్‌జీ డిగ్రీ కళాశాల వెళ్లే క్రమంలో నారాయణ జూ. కళాశాలలో పొందిన T.C (Vide No. 921) పడిపోయినది. కావున ఎవరికైనా లభిస్తే నాకు అందజేయగలరు.
Cell No: 7386835676

PEOPLE CARE

స్టార్ హోంకేర్ నందు ఇంటి పనిచేయుటకు, వృద్ధులను, పేషంట్స్‌ను, చిన్నపిల్లలను 12 గం॥ 24 గం॥లు చూసుకొనుటకు మీ ఇంటికే కేర్ టేకర్స్ పంపించబడును. సంప్ర॥ 9100116067, 9059016067.

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు (TG No-1) Hyd వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 9160691122, 9515104450.

త్రినేత్ర హోంకేర్ : వృద్ధులను, పేషంట్లను, చంటి పిల్లలను, వంట / ఇంటిపని 24 గంటలు చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 73968 57799, 73967 53377.

ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

REAL ESTATE

క్లియర్ టైటిల్ ఉండి (1st డాక్యుమెంట్) కిరికిరి ఉన్న ప్లాట్లు ఇల్లు & వ్యవసాయ భూములు అమ్మబడును, కొనబడును. రాజరాజేశ్వరి కన్సల్టెన్సీ. Cont: KUC X రోడ్, HNK. 9959168453.

వరంగల్ నుండి హనుమకొండ మెయిన్ రోడ్‌లో సెంట్రల్ జైల్ ఎదురుగా 1000 గజాల G+4 6 లక్షల కిరాయి వస్తున్న కమర్షియల్ Complex అమ్మబడును. Call: 8074589441.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

FLAT FOR SALE

Ready to move 2BHK 835 & 935 Sft Flats. Peerzadiguda near Boduppal Hyd. Beside Ushodaya Super Market. Posh locality. Ph: 9912211755, 8247452676.

2 BHK & 3 BHK Flats for Sale. SRI Avenue, Behind J.S.M. Public School, Hunter Road, Hanamkonda. ✆ 9849455000.

Flat for Sale Fully Furnished Flat 1105 Sft for Sale at Venkata Padmavathi Apartment, Shivanagar, Warangal. 9885013564.

HOUSE FOR SALE

Hanumakonda, Gopalpur Indp. House E/F, G+2+ Pent House, 354 Sq.Yd. Sale, G.F. Parking, 8-2BHK & 2- 1BHK Portions, Rental 51K, Area 10,000 Sft, Scope-Construct another 2Flrs. of 3000 Sq.Ft each, Lift Provision. 7799067879/ 9949529296.

G+1, Each Floor 2600 Sft గల కమర్షియల్ భవనం అమ్మబడును. సంప్ర॥ రాజవీరు, ఇండేన్ Gas ప్రక్కన, పరకాల-హుజూరాబాద్ మేన్‌రోడ్, కమలాపూర్ # 9618800645, 9701348081.

హనుమకొండలో 260 గజాలు (G+2) N/F (ప్రతి ఫ్లోర్ 1900 Sft) ఇంటీరియర్ గల ఇల్లు కార్ పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మబడును. ధర: 2.2 Cr. Cont: 8712376150.

న్యూవిల్లా హన్మకొండ హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గ॥లో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per S.Ft. N/F తో విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 ని॥లో Drive చేరవచ్చు. Cont: 8121577958.

కాకతీయ యూనివర్సిటీ రోడ్, హనుమాన్‌నగర్‌లో రిలయన్స్ స్మార్ట్‌కి దగ్గరలో నెలకు 25K Rents వచ్చే నార్త్ ఈస్ట్ ఫేసింగ్‌లో గల G+1 ఇల్లు (221 Sq.Yds) అమ్మబడును. ✆ 8985947319.

Independent House for sale/ Lease in Balasamudram, Opp: Hayagreevachary compound close to Main Road G+1 North East facing 333 Sq.yds. Four 2 Bed Room portions. ✆ 9700568040.

వరంగల్ మట్టెవాడలోని రేకులపల్లివాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq.Yards పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మకము కలదు. సంప్ర॥ 7416839492.

At Postal Cly, Subedari G+1, House is for Sale. 418 Sq.Yrds. Cont: 9676082226.

Ground Shutter 3 Floors House ఇల్లు అమ్మబడును. 1st 2nd Single Bedrooms, 3rd Pent House. Clear Title 60 Yards House No. 15-4-364, Papaiahpet Chaman Wgl. 9849657811.

Kazipet Center: 200 మీటర్ల దూరంలో G+1 Old House, W/F, 120 Sq.yds Pillars గలది, 18,000 Rent వచ్చే ఇల్లు అమ్మబడును. 62 Lakhs Call: From 5 PM. 8919684069.

హన్మకొండ సుబేదారి మెయిన్ రోడ్డులో మంచి కిరాయిలతో ఉన్న G+3 బిల్డింగ్ 355 Sq.Yards గల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. 9866071830, 9502267322.

Ku 'X' రోడ్ Dream Land ఫంక్షన్ హాల్ ఎదురుగా అక్షర కాలనీలో 200 చ॥గ॥లో నూతనంగా నిర్మించబడుతున్న G+2 అన్ని వసతులు గల ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. సంప్ర॥ 9849007864.

LAND FOR SALE

మడికొండ to 12 kms ఎల్కతుర్తి దామెర గ్రామంలో మేన్‌రోడ్ నుండి 300 మీ॥ లోపు రోడ్ సౌకర్యం గల 6 ఎకరాల భూమి అమ్మబడును. బావి & బోర్ కలదు. ఎకరం 50 లక్షలు. Ph: 9133859922, 9515678212.

మహబూబాబాద్ జి॥, మరిపెడ మం॥, ధర్మారం గ్రా॥లో బ్లాక్ గ్రానేట్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ క్వారీ గల ఎ॥ 14.20 గుంటల భూమి అమ్మబడును. ✆ 9346503399, 9246203399.

హన్మకొండ Kits College నుండి Mucharla కి వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డు నుంచి రెండవ బిట్టు ఒక ఎకరం అగ్రికల్చర్ ల్యాండ్ అమ్మబడును. సంప్ర॥ 9849449418, 9542485495.

PLOT FOR SALE

HUDA Plot Sale @ Vanasthalipuram- Self Finance Cly N/W 173 Sq.Yds. (35x44) 40 Ft. Road (Avl G.Permission for G+2. Ph: 9849433784.

150, 150 Square Yards 2 Plots for Sale with House Permission, Beside SBI, Kareemabad. Contact: 9866962965.

Waddapalli, 710 Sq.Y N/E, 40 ft road, 100 mtrs from Women's Degree College, @ 30,000/- p. Sq.Y, Negotiable. Ph: 9346313920

Kuda approved Residential open plots for sale at near Bluebird college, NH-163 highway, Chinthagattu. Interested buyers please contact us: 9849345186

Rampur Madikonda Plots for Sale. Pre- Launch Sale in KUDA/ GWMC @ 6800/- Sq.Yd. Close to Hyderabad Highway. Direct Owner. ✆ 8309499685.

100 Sq.yds East facing Open plot @ Kumarpally Main Rd. No. 6, Vinayak nagar Nr. Dabbal Hanamkonda for Sale. Cont: 8520001083.

KUC భీమారం (CRPF క్యాంపు) సమీపంలో 467 గజాలు (70X60) 33 Ft రోడ్డు 2 రూములు, 3 కాంపౌండ్ గోడ, బోర్ & పూర్తి LRS పర్మిషన్ గల ప్లాట్ మొత్తంగా లేదా సగభాగం గాని అమ్మబడును. 9849058942.

Plot for sale కేవలం 2లక్షలకు EMI పద్ధతిలో 121 గజాల స్థలం (ములుగు జిల్లాలో)సంప్రదించండి: 7893689941

HNK లోటస్ కాలనీ, యాదవనగర్ పెట్రోల్ పంప్ దగ్గర గల నా 166 Sq.Yds, 172 Sq.Yds, 176 Sq.Yds, West Face ప్లాట్‌లు అమ్మబడును. Contact: 9908585485.

సూర్యాపేట హైవే- జనగామ కలెక్టర్ ఆఫీస్ దగ్గర 200 చ.గ. నార్త్ ఫేస్ కమర్షియల్ ప్లాట్ అమ్మకానికి కలదు. ✆ 9966280762.

Kuda Layout: హసన్‌పర్తి సెంటర్ దగ్గరలో SBI Approved 201 Yds (33X55) East Plots మరియు సూర్యకుటీర్ కడిపికొండలో 175 Yds (35X45) East Plots Two Side 40' Road. 8328229045.

Commercial Lands అమ్మకానికి కలవు హంటర్ రోడ్డులో 1080, 400, 2000 గజాలు. REC Second Gate ఎదురుగా 500 గజాలు అమ్మకానికి కలవు. 8074589441.

Golden Chance/ సువర్ణావకాశం. Hurry కేవలం రూ. 1,00,000/- కే 121 చ.గ. ప్లాట్. Limited Plots & Marketing persons M/F ఫ్రెష్/ Expr. కావలెను. ఫ్రీ సైట్ విజిట్ ✆ 9550494884, 7093728072.

భట్టుపల్లి (గ్రా), కాజీపేట్ (M), కేంద్రీయ విద్యాలయం స్కూల్ వెనుక Pl.No. 3, 4, 5, 900 చ॥గ॥ W/Fతో క్లియర్ టైటిల్‌తో అమ్మబడును. 9440505088, 9052725531.

భీమారం చింతగట్టు కాలనీలో N/Fతో Pl.No. 11, LRS కలిగియున్న 60X40 (266) చ॥గ॥ ప్లాట్ అమ్మబడును. ✆ 9440505088, 9052725531.

Vidyanagar Township, KUDA Layout, D.P.No: 30/04, Madikonda, Hyd Hwy, P.No.87, E/F, 40' Road, 300 Yds, 22K/Yd. Cell: 9440580150.

ఏటూరునాగారం, తాళ్ళగడ్డ వెనుక 50 ఫీట్స్ రోడ్డు ప్రక్కన, పడమర ముఖం 48X90 పొడవు, వెడల్పు 4 గుంటల స్థలం అమ్మకానికి కలదు. Cell: 9666181182.

Plot for Sale 75 గజాల ఖాళీ స్థలం అమ్మబడును, కరీమాబాద్. సంప్రదించండి ✆ 7396293802, 7093533579.

హంటర్‌రోడ్డు మెయిన్ రోడ్డుకు గ్రీన్‌వుడ్ స్కూల్ ఎదురుగా నార్త్ ఈస్ట్ రోడ్డు గల 252 గ॥లు with Shed తో సహా అమ్మబడును. సంప్ర॥ 9866335671.

మడికొండ Opp: కెనరా బ్యాంక్ శ్రీసాయి ఆర్కిడ్ కాలనీ ప్రక్కన (160, 180 & 200) S.Yds East/ West/ North ఫేసింగ్ కలిగిన లే అవుట్ అప్రూవుడ్ ప్లాట్ అమ్మబడును ఇంటి ప్లాట్లు ఇండ్ల మధ్యలో కలవు. 9985349526, 9250219250.

Hyd హైవే ఫేసింగ్ చిన్నపెండ్యాల LP Resort ప్రక్కన (W) 200' ఫీట్ల రోడ్డు (N) 50' ఫీట్ల రోడ్డు కలిగిన (103'X150') 1700 Sq.Yards ప్లాటు అమ్మబడును. Cont: 9985349526, 9250219250.

కోమల్ల టోల్‌గేట్ దగ్గర Wgl to Hyd NH-163కి 2వ బిట్, జనగాం, యాదగిరి గుట్టలలో DTCP వెంచర్‌లలో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 9573735007.

300 Sq.Yds North Facing Open Plot No.1, Sy. 525 with Compound Wall is for Sale at Backside of Lakshmi Township, Desaipet Warangal LRS Applied. Contact Owner: 8333010737.

వడ్డేపల్లి ఏరియా Yasmin Bed కాలేజీ గేట్ ఎదురుగావున్నా 222 Sq.Yd (W) and నిరూప్‌నగర్‌లో 200 Sq.Yd (E) ఓపెన్ ప్లాట్ అమ్మకానికి వుంది. Cont: 9030525230.

COMMERCIAL SPACE FOR SALE

Commercial Plots with compound wall for sale at Vijayawada NH 65 at Paritala and very close to ORR, contact: 9666857374

Commercial ప్లాట్ సేల్ 392 చ॥గ॥ 82 పొడవు X 43 రోడ్ సైడ్, సెంట్రల్ బ్యాంక్ ప్రక్కన బాలసముద్రం Opp: పార్క్ Bank సైడ్ పార్క్. నో బ్రోకర్స్. సంప్ర॥ 9866455449, 9849071388.

PROPERTY FOR SALE

Industrial Land for Sale at IDA Rampur 5569 Sq.Mts Land Including Shed, Office Room, Store Room, Workers Shed, Power 99HP. Cont: 7036245522.

TO LET

New Bldg 3BHK 2 Flats with Parking Lift at HB Colony Beside Collectorate, Subedari. Ph.No. 9701763617.

Beside Collectorate Subedari 2BHK Indpt Quarter H.No. 1-7-490 is for Rent with all facilities. ✆ 9701763617.

COMMERCIAL

నక్కలగుట్ట మేన్‌రోడ్డు Prime Locationలో Furnished Office Available for Rent/ Lease. Cont: 9866076441.

Wgl- దేశాయిపేట్‌రోడ్ KR గార్డెన్ ఎదురుగా 2300 Sft కమర్షియల్ 1st ఫ్లోర్ బ్యాంక్, ఆఫీసు & షాపులకు కిరాయికి ఇవ్వబడును. సంప్ర॥ 9866055389.

మేన్‌రోడ్డుకు 2వ బిట్, Opp: D-Mart అదాలత్ గంపా రవీందర్ షాపు వెనుక 1 Shutter కిరాయికి ఇవ్వబడును. ✆ 9849159933. జిరాక్స్, పాన్ షాపు, పిండి గిర్ని, బేకరికి అనుకూలం.

23 Rooms with Attached Toilets (3 Floors) Ladies Hostelకు, Rentకు ఇవ్వబడును. 80 Feet Road (Autonagar Road, Wgl). Call: 9247452756.

Hnk నక్కలగుట్ట కాళోజి సెంటర్‌లో రన్నింగ్‌ఈ కండీషన్‌లో గల హోటల్ పూర్తి ఫర్నిచర్‌తో సహా హోటల్స్‌కు/ షోరూమ్స్/ గోదాంలకు/ వైన్స్‌కు/ ఆఫీసులకు కిరాయికి/ లీజుకు ఇవ్వబడును. సంప్ర. 9949583500.

Wgl, నర్సంపేట మేన్‌రోడ్‌కు రెండవ బిట్టు 1,760 Sft గల గ్రౌండ్‌ఫ్లోర్, గోదాము, చిట్‌ఫండ్, ఫైనాన్స్ మరియు ఆఫీసులకు & 2nd ఫ్లోర్‌లో 1 BHK ఇల్లు కిరాయి ఇవ్వబడును. సెల్ నెం. 8790050047.

JOBS

GMS Legal Associates, Jobs: B.Com Graduates, ★ Personal Assts. (SSC/ Inter), ★Cooks (Women), ★ Drivers. Cont: 7780496978.

Labour required for stalls work training provide with stay & food salary 12k, salary will increase after training. Ph:7013215571

Req. Field Verification Executives, Freshers & Exp. Q: Inter/ Graduate 2 Wheeler & DL must, Vacancy in Hyd & Telangana all Areas. 7207301666, 7013669384, 8688958598.

Urgent requirement for Sales Manager - Exp: 5 Years and Executives - Exp: 2 Years in Marketing and Sales to promote Educational products and services to schools. (preferably education). Location: Karimnagar, Nizamabad, warangal, Khammam and Hyderabad. Ph: 9177244424/ 9502842233 hr@scolaire.in

USలో నానిగా వర్క్ చేయుటకు US Visa కలిగి, వెంటనే బయలుదేరుటకు సిద్ధముగా ఉన్న 55 సం॥ లోపు ఆడవారు కావలెను. ✆ 90308 24898.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ప్రముఖ ISO సర్టిఫికేట్ గల కంపెనీలో పనిచేయుటకు మేనేజర్స్, జనరల్ మేనేజర్స్ స్త్రీ/ పు కావలెను. ప్రతి నెల లక్ష ఇన్‌కం VRS రిటైర్మెంట్ వారికి కూడా ప్రాధాన్యత. సం॥ 9866137009.

ఫైర్ వర్క్స్ షాప్‌లలో పనిచేయుటకు హెల్పర్స్, లేబర్స్ & బాయ్స్ కావలెను. ₹700/- ఇవ్వబడును. @ హైదరాబాద్ ★ ఉచిత వసతి. 8985612927/ 8688965665.

ఇన్సూరెన్స్ అడ్వయిజర్‌గా ఫ్రీ టైమ్‌లో వర్క్ చేస్తూ నెలకు Rs.50,000/- ఆదాయం పొందండి. రిటైర్డ్ ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, గృహిణులకు అవకాశం. ట్రైనింగ్ & సపోర్టు ఇవ్వబడును. కాల్: 9063020149.

మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. ✆ 8247771016, 8247771525.

హైదరాబాద్‌లో 1 year బేబిని చూసుకోవడానికి & ఇంటిపనులకు Female మెయిడ్ కావలెను. Free ఫుడ్ & వసతి ఇవ్వబడును. ✆ 9441270016.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

ఆఫీస్ బాయ్స్ -5 గురు, జీతం: 10,000/- మరియు డ్రైవర్ -1 ఫోర్‌వీలర్ మారుతి Omini, జీతం: 13,000/- హన్మకొండ ఏరియాలో పనిచేయుటకు అర్జంట్‌గా కావలెను. సంప్ర॥ 9550824015, 8790540992.

లత వెంకట్ ఆర్థో & జనరల్ కేర్ హాస్పిటల్ కాజీపేట్‌లో పనిచేయుటకు అనుభవము కలిగిన రిసెప్షనిస్ట్, ఫార్మాసిస్ట్, ఎక్స్‌రే, ల్యాబ్ టెక్నీషియన్, ANM/GNM మరియు ఆయాలు కావలెను. సెల్: 9849091006, 9440586526.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ॥ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. ✆ 7995984445.

Wanted M.Sc (Nursing) and B.Sc (Nursing) Faculty and Full Time Warden (Female) to Work in Rohini College of Nursing, Attractive Salary. Cell: 9390100859, 7330976054.

Wanted Sales Executives and Trainers for Hanamkonda & Jangaon Location for Viswam School labs-18+Years leading Edutech Company looking for sales Executives. Freshers/ Experienced can apply, Any Graduation Two Wheeler is must. Interested Call ✆ 9160023498.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

హైదరాబాద్‌లో ఇంట్లో ఉండి, ఇంటి పని, వంట పని చేయుటకు ఒక ఆడమనిషి కావలెను. వసతి, భోజనము కల్పించబడును. ✆ 9866974345.

ఫీల్డ్ సర్వీస్ టెక్నీషియన్ (డీజిల్ మెకానిక్) for Ashok Leyland జనరేటర్స్ అర్హత: డిప్లొమా/ ఐటిఐ/ బీటెక్ మెకానికల్. జెనెసిస్ పవరోనిక్స్ ఇండియా ప్రై.లి. ఫోన్: 9502186543, 9391008543

మా వస్తువులను సేల్స్ చేయుటకు 30 సం. లోపు యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. స్టూడెంట్స్‌కు పార్ట్‌టైం అవకాశం కలదు. వివరాలకు 9346675764.

వరంగల్, MGM హాస్పిటల్ ఎదురుగా సారిసెంటర్‌లో పనిచేయుటకు లేడీస్ టైలర్ కావలెను. ✆ 8520836126, 9948718045.

1) లారీ డ్రైవర్, 2) DCM డ్రైవర్ మరియు 3) దోస్త్ వాహనం నడుపుటకు డ్రైవర్స్ కావలెను. అనుభవం డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన వరంగల్ డ్రైవర్స్ కావలెను. 9347721472.

డ్రైవర్ కం కేర్‌టేకర్ వెంటనే కావలెను. ఆకర్షణీయమైన జీతంతో పాటు భోజన వసతి కల్పించబడును. సెల్: 9866212474.

కాంట్రాక్టర్ వద్ద రైల్వే & పెట్రోల్ పంప్ నందు సివిల్ వర్క్‌చేయుటకు సైట్ ఇంజనీర్ & సూపర్ వైజర్ కావలెను. Q: B.Tech Civil & Degree, Diploma (1 సం॥ Exp.) వర్క్ Place TG & AP. ✆ 9989606333, 9491474143.

Part Time/ Full Time Engineer/ Designer with Skills in 3D Views Designing, Rendering Can Work on AutoCAD, Sketchup & Other Tools. 8639040340.

స్టేషన్ ఘన్‌పూర్ జఫర్‌గఢ్ మండలంలో 3 ఎకరాల వ్యవసాయ భూమి నేచురల్ ఫార్మింగ్ చేయుటకు (1) పొలంను చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ✆ 9390491068.

అడవి రంగాపురం నర్సంపేట 2 1/2 ఎ॥రాల వ్యవసాయ భూమి నేచురల్ ఫారమింగ్ చేయుటకు ఒకరు పొలమును చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ✆ 9390491068.

Hnk మెడికల్స్ & సర్జికల్స్‌లో పనిచేయుటకు Exp. Pharmacist కావలెను. Pharmacist Working Partner కావలెను. 9849009634.

శ్రీదేవి హాస్పిటల్‌లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (M/F), ANM/ GNM సిస్టర్స్, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్స్, ఆయాలు కావలెను. # శ్రీదేవి హాస్పిటల్, MS రెడ్డి కాంప్లెక్స్ వెనుక కాకాజీ కాలనీ, HNK. సెల్: 8985985588.

ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్‌లో కంప్యూటర్ ఆపరేటర్స్, ల్యాబ్ టెక్నీషియన్, పేషంట్ కేర్, రికార్డు అసిస్టెంట్ కావలెను. Ph: 6309642649, 7396247557.

హన్మకొండ పట్టణములోని భీమారములో నడుస్తున్న ప్రముఖ డిగ్రీ కాలేజ్ హాస్టల్‌లో వంట చేయుటకు అనుభవము కలిగిన వంట మనిషి కావలెను. భార్యభర్తలకు ప్రాధాన్యత. సంప్ర॥ 9553398883.

నక్కలగుట్ట పోచం మైదాన్‌లో ఎలక్ట్రానిక్ షోరూం కొరకు హెల్పర్స్ & ఆఫీస్ బాయ్స్ కావలెను. 9గం॥ డ్యూటీ 4 w/o ESI+PF+జీతం సంప్ర: 9032153413

ప్రముఖ హాస్పిటల్ నందు డ్రైవింగ్ చేయుటకు డ్రైవర్ కావలెను. వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్, M.G.M. దగ్గర, వరంగల్. 9182597125, 9949195958.

Wanted Experienced Fast Typing Software Lady, System Operator for Data Entry/ Online Office works. Cont: Surya Power Systems, Chowrasta, Hanumakonda. Cell: 9849211595.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు స్త్రీలు ఆయాలు, వంటమనిషి 24 గ, హోమ్‌లో ఉండి పనిచేయుటకు కావలెను. కొత్తపేట్, Hyd. 9177778621.

FACULTY/ TEACHERS

KBS Rudragudem Wanted Teachers for 4th & 5th Class English & Telugu, 9th & 10th Phy.Science. ✆ 9177995833, 9951132266.

Wanted Biology Teacher: Ansar High School, Beside Waddepally Filterbed, Hanamkonda. Walk in Interview Date: 21-10-2024, Time: 10.30am-01.00pm. ✆ 6281680656, 6303038900.

Wanted Primary Female Teachers to Teach (I to V) Telugu & Social and Wanted Male Warden. Good Salary for Fluent English. Elohim School, Kommala (V), Wgl. 9390112329, 7702026999.

Wanted Lady Incharge/ Principal and Maths, English, Science for 1st to 7th. Masster High School, Fort Warangal. 8790720106.

SECURITY GUARDS

హనుమకొండ, వరంగల్ లోకల్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12,000 - 14,000/-.8 గం, 12 గం. Ph: 8686688863

TO BOOK YOUR CLASSIFIED
5 lines Advt.
B/W Rs. 430/-
Colour Rs. 495/- only
★ GST 5% అదనం
For Advertisement Enquiry
Please Contact to
80080 01791
80086 95558
80085 59193

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు


బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రతిభకు పదును

విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో వరంగల్ కాశిబుగ్గలోని నరేంద్రనగర్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఇంటర్నెట్ వినియోగం వల్ల లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదో తరగతి విద్యార్థులు ఎన్.వర్షిత, సీహెచ్.సహస్ర, కె.అభినయ్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రధానోపాధ్యాయుడు ఎస్.వెంకటేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు సీహెచ్.కృష్ణమూర్తి, సరోజినీదేవి, బి.స్వామి, దినేశ్, మూర్తి, హరిగోపాల్ విద్యార్థులకు బహుమతులు అందించారు. – న్యూస్‌టుడే, గిర్మాజీపేట


నర్సంపేటలో..


విజేతలతో ప్రధానోపాధ్యాయుడు కాంతారావు, ఉపాధ్యాయులు

పోటీపడి.. బహుమతులు గెలిచి

నర్సంపేట: విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని నర్సంపేట జడ్పీఎస్ఎస్ బాలికల ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాంతారావు అన్నారు. 'అంతర్జాలం వినియోగంతో లాభనష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమం ప్రభావం' అనే అంశంపై శనివారం స్థానిక జడ్పీఎస్ఎస్ బాలికల పాఠశాలలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు 'ఈనాడు-ఈటీవీ తెలంగాణ' ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని డి.సాయిస్నేహ, 8వ తరగతి విద్యార్థి ఎం.శ్రీరామ్, 9వ తరగతి విద్యార్థి బి.హబ్సిబాలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయుడు కాంతారావు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేశ్, సురేశ్‌కుమార్, శౌరీ అసంతీనా, రాధిక, నిర్మల, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99635 59929, 98484 09191, 99896 42307, 97053 46535 (10 AM TO 1 PM)

దుగ్గొండి, న్యూస్‌టుడే: దుగ్గొండి- లక్ష్మీపురం ప్రధాన రహదారిలోని దేశాయిపల్లి మలుపు వద్ద ఉన్న చేతిపంపు పాడైపోయింది. - **రమేశ్, దేశాయిపల్లి**

సమాధానం: చేతిపంపును పరిశీలించి మరమ్మతులు చేయిస్తాను. - **శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, రేబల్లె**

నెక్కొండ, న్యూస్‌టుడే: నెక్కొండలోని అంబేడ్కర్ కూడలి సమీపంలో రహదారిపై గుంత పడడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. - **శ్రీమాన్, స్థానికుడు.**

☛ రెండు రోజుల్లో గుంతను పూడ్చుతాం.
- **సదానందం, పంచాయతీ కార్యదర్శి, నెక్కొండ**

నల్లబెల్లి, న్యూస్‌టుడే: నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లిలో జాతీయ రహదారి పక్కన విద్యుత్తు తీగలను చెట్ల తీగలు అల్లుకుపోవడంతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. - **రాజశేఖర్, స్థానికుడు**

సిబ్బందితో చెట్ల తీగలను తొలగింపజేయిస్తాం - **మౌనిక, పంచాయతీ కార్యదర్శి**

మురుగుకాల్వ శుభ్రం

స్పందనకు వందనం

చెన్నారావుపేట, న్యూస్‌టుడే: చెన్నారావుపేట మండలం తిమ్మరాయినిపహాడ్‌లో మురుగుకాల్వలో చెత్తా చెదారం పేరుకుపోయింది. ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి మమత దృష్టికి తీసుకెళ్లగా స్పందించారు. శనివారం కార్మికులతో మురుగుకాల్వను శుభ్రం చేయించారు.


ర్యాలీలో సీపీ అంబర్ కిషోర్ ఝా, అమరవీరుల కుటుంబ సభ్యులు

పోలీసు అమరవీరుల త్యాగాలు మరవద్దు

వరంగల్‌క్రైం, న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను ప్రజలు మరవద్దని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్‌డే) పురస్కరించుకొని శనివారం రాత్రి అశోక జంక్షన్ నుంచి పోలీసు అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి కమిషనరేట్‌లోని అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కమిషనరేట్‌లో ఈ నెల 21 నుంచి 31 వరకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. డీసీపీలు రవీందర్, అదనపు డీసీపీలు సంజీవ్, సురేశ్‌కుమార్, రవి, ఏసీపీలు మధుసూదన్, దేవేందర్‌రెడ్డి సత్యనారాయణ, ఇన్‌స్పెక్టర్లు, ఆర్‌ఐలు, ఎస్సైలు, అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నరకాసుర వధ ఉత్సవాలకు పటిష్ఠ భద్రత

కరీమాబాద్, న్యూస్‌టుడే: దీపావళి పర్వదినం సందర్భంగా ఈ నెల 30న నరకచతుర్థశి రోజున ఉర్సుగుట్ట రంగలీలా మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాలకు పటిష్ఠ భద్రత కల్పిస్తానని సీపీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శనివారం నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సీపీని కలిసి భద్రత కల్పించాలని వినతి పత్రం అందజేశారు. విశిష్ట అతిథిగా హాజరుకావాలని కమిషనర్‌ను కోరారు. కమిటీ సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి వనంకుమార్, ప్రచార కార్యదర్శి మరుపల్ల గౌతమ్, ఆర్గనైజర్లు దూడే బాల కొమురెల్లి, తవుటం నర్సింహ తదితరులున్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు


సంగెంలో మహిళకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి

గీసుకొండ, సంగెం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా నిరుపేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. సంగెం, గీసుకొండ మండలాల్లో శనివారం ఎమ్మెల్యే పర్యటించారు. కల్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. చింతలపల్లి, ఊకల్ హవేలీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్లు రాజ్‌కుమార్, రియాజ్, ఎంపీడీవోలు రవీందర్, కృష్ణవేణి, నాయకులు మాధవరెడ్డి, రమేశ్, సంపత్, కొమురారెడ్డి పాల్గొన్నారు.

హద్దులు ఏర్పాటు చేయాలి

ఎనుమాముల మార్కెట్, న్యూస్‌టుడే: వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లోని కమీషన్ వ్యాపారులు.. సుమారు 10 అడుగుల వరకు దుకాణాల ముందు స్థలాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. దీంతో కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారని పలువురు మార్కెట్ కార్యదర్శి నిర్మలకు ఇటీవల ఫిర్యాదు చేశారు. శనివారం తెల్లవారుజామున కార్యదర్శి మార్కెట్‌లోని వసతులను పరిశీలించి కొనుగోలుదారులతో మాట్లాడారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కమీషన్‌దారులు దుకాణాల ముందు స్థలాన్ని ఆక్రమించుకోకుండా.. హద్దులు ఏర్పాటు చేయాలని సూపర్‌వైజర్‌కు సూచించారు.

ఆత్మహత్య ఘటన కలచివేసింది

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లకావత్ శ్రీను కుటుంబసభ్యులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసి మాట్లాడినట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి రూ.15 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

శవపరీక్ష ఆలస్యంపై ఎర్రబెల్లి ఆగ్రహం: శవపరీక్ష నిర్వహించడంలో జరిగిన ఆలస్యంపై పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఎంజీఎంలో మార్చురీలో ఉన్న లకావత్ శ్రీను మృతదేహాన్ని సందర్శించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. శవపరీక్ష ఆలస్యంపై ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.చిలుక మురళితో పాటు ఏసీపీ నందిరాంనాయక్, వర్ధన్నపేట ఏసీపీ నరసయ్య, పాలకుర్తి పోలీసులతో మాట్లాడారు. బాధిత కుటుంబానికి తక్షణం రూ.10 లక్షల పరిహారం చెల్లించాలని, ఈ ఘటనకు కారకులైనవారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, పాలకుర్తి నియోజకవర్గ భారాస నాయకులు ఉన్నారు.

మృతదేహాన్ని అడ్డుకున్న పోలీసులు

ఎంజీఎం మార్చురీ నుంచి పాలకుర్తికి తీసుకెళ్తున్న లకావత్ శ్రీను మృతదేహాన్ని హంటర్‌రోడ్డు కింగ్స్‌వే కూడలిలో పోలీసులు అడ్డుకున్నారు. పాలకుర్తి పోలీసుస్టేషన్ ముందు దహన సంస్కారాలు నిర్వహిస్తామని బాధితుడి కుటుంబ సభ్యులు శవపేటిక సిద్ధం చేసిన విషయం తెలుసుకున్న పోలీసులు.. మృతదేహం పాలకుర్తి పోలీసుస్టేషన్ వైపు వెళ్లకుండా అడ్డుకున్నారు. వర్ధన్నపేట మీదుగా మృతుడి స్వగ్రామం మేకల తండాకు తీసుకెళ్లాలని పట్టుబట్టారు. మృతుడి కుటుంబ సభ్యులు, పోలీసులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది. చివరకు మృతదేహాన్ని పోలీసు స్టేషన్ వైపు కాకుండా మృతుడి స్వగ్రామానికి తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008001791
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 8008014568

అభ్యర్థుల మెరిట్ జాబితా ప్రదర్శన

ఎంజీఎం ఆసుపత్రి, న్యూస్‌టుడే: హనుమకొండ డీఎంహెచ్‌ఓ పరిధిలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద వివిధ క్యాడర్లలో 31 పోస్టుల భర్తీకి సంబంధించి. . గత ఫిబ్రవరిలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితా ప్రదర్శించినట్లు డీఎంహెచ్‌ఓ డా.లలితాదేవి తెలిపారు. మెరిట్ జాబితా డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో, డీఎంహెచ్‌ఓ అధికార వెబ్‌సైట్ http:///hanumakonda.telangana.gov.in లో మూడురోజుల పాటు అందుబాటులో ఉందన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

శివనగర్, న్యూస్‌టుడే: శివనగర్‌లోని ఏకశిలా డిజీ స్కూల్ విద్యార్థిని బాలకొండ అక్షర(10వ తరగతి) రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ కొండల్‌రెడ్డి తెలిపారు. ఈ నెల 18న జరిగిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీల్లో కూచిపూడి నృత్య ప్రదర్శనలో ప్రతిభ కనబర్చిందన్నారు.

పర్వతగిరి: జిల్లాస్థాయిలో జరిగిన కళా ఉత్సవ్ పోటీల్లో పర్వతగిరి జిల్లా పరిషత్, మండలంలోని కొంకపాక పాఠశాల విద్యార్థులు వల్లందాసు రిత్విక్, భూక్య హారిక ప్రతిభ కనబర్చారు. రాష్ట్రస్థాయిలో జరిగే కళా ఉత్సవ్-24కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పాక రమేశ్‌బాబు, బిక్షపతి శనివారం తెలిపారు.

కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

రంగశాయిపేట, వరంగల్ విద్యావిభాగం, న్యూస్‌టుడే: అర్హులందరూ వరంగల్-ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం ఉపాధ్యాయ ఓటరుగా నమోదు చేసుకొని.. మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. శనివారం రంగశాయిపేట ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో, వరంగల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకులు, టీచర్లతో సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఆధునిక చెత్త రవాణా కేంద్రంలో సమస్యలు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఆధునిక చెత్త రవాణా కేంద్రంలో కనీస వసతుల్లేక వాహనాల చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఐటీయూ నాయకుడు ఉప్పలయ్య, హనుమకొండ మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు బరుపట్ల మహేష్ ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకపోతే ఈ నెల 22 నుంచి చెత్త సేకరణ నిలిపివేస్తామని హెచ్చరించారు. శనివారం ఉదయం హనుమకొండ బాలసముద్రంలోని చెత్త రవాణా కేంద్రం, వెహికిల్ డిపో ముందు నిరసన తెలిపారు.

వైద్య విద్యార్థికి ఆర్థికసాయం

దేశాయిపేట, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థికి 'హార్ట్ టు హెల్ప్ ఛారిటబుల్ ట్రస్టు(హైదరాబాద్)' ప్రతినిధి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు. దేశాయిపేటకు చెందిన మారపెల్లి రమ్య కరీంనగర్‌లోని చల్మెడ ఆనందరావు వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతోంది. విద్యార్థి తండ్రి వికలాంగుడు కాగా.. తల్లి కూలీ పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ప్రతిభ గల నిరుపేద విద్యార్థులకు ట్రస్టు తరపున అండగా ఉంటామని రవినాయక్ తెలిపారు.

స్వీయ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలి

విద్యానగర్, న్యూస్‌టుడే: యూనివర్సిటీలోని వివిధ కోర్సుల్లో ప్రవేశాలు పొంది, క్యాంపస్ హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు విధిగా స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ డిక్లరేషన్) పత్రం సమర్పించాలని డైరెక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కొత్తగా చేరినవారు, ద్వితీయ సంవత్సరంలోకి అప్‌డేట్ అయిన విద్యార్థులు వర్సిటీ నిబంధనలకు లోబడి ఉంటామని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడబోమని తమ విషయ విభాగాధిపతులకు సెల్ఫ్ డిక్లరేషన్ పత్రాలను సమర్పించాలన్నారు. అలా సమర్పించని వారికి హాస్టల్ గదులను కేటాయించబోమని పేర్కొన్నారు.

మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి కృషి


రిజర్వాయర్‌లో చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

రాయపర్తి, న్యూస్‌టుడే: మత్స్యకారులు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో శనివారం చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 82 చెరువులను ఎంపిక చేయగా 15.26 లక్షల చేప పిల్లలను వదలనున్నట్లు పేర్కొన్నారు. మత్స్య సహకార సంఘం సభ్యులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించగా.. పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి, డీపీఓ కల్పన, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సోమయ్య, గ్రామ అధ్యక్షుడు కుమార్, సభ్యులు యాకయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

గీత కార్మికులకు బీమా పథకం అమలు చేయాలి

రాయపర్తి, న్యూస్‌టుడే: కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బీమా పథకం అమలు చేయడంతో పాటు సహజ మరణాలకూ వర్తింపజేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి పేర్కొన్నారు. సంఘం వార్షికోత్సవ వేడుకలను శనివారం మండలంలోని రాగన్నగూడెంలో నిర్వహించారు. జెండా ఆవిష్కరించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాంబాబు, గ్రామ సొసైటీ అధ్యక్షుడు బిక్షపతి, ఉపాధ్యక్షుడు యాకయ్య, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

వర్ధన్నపేట, న్యూస్‌టుడే: సూర్యాపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శనివారం తొర్రూరు నుంచి హనుమకొండకు వెళుతుండగా.. వర్ధన్నపేట పట్టణ శివారులో భవానికుంట తండా క్రాస్ వద్ద ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న భీమాకు గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం వర్ధన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

వృద్ధురాలిని కాపాడిన పోలీసులు

నర్సంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కాలువలో పడిన ఓ వృద్ధురాలిని పోలీసులు కాపాడిన సంఘటన నర్సంపేట శివారులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నర్సంపేట నుంచి నల్లబెల్లికి వెళ్లే మార్గంలోని మాదన్నపేట కాలువలో పడిపోయిన వృద్ధురాలిని శనివారం తెల్లవారుజామున పోలీసులు గమనించారు. స్థానికుల సాయంతో వృద్ధురాలిని ఒడ్డుకు చేర్చారు. ఆమెను చికిత్స నిమిత్తం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించినట్లు, ఆమె వివరాలు తెలియరాలేదని ఎస్సై రవికుమార్ తెలిపారు.

తాటి చెట్టుపై పిడుగుపాటు

ఖానాపురం,న్యూస్‌టుడే: ఖానాపురం మండలం బుధరావుపేట పంచాయతీ పరిధి ఐనపల్లిలో ఓ తాటిచెట్టుపై శనివారం మధ్యాహ్నం పిడుగు పడింది. భారీ శబ్దం రావడంతో స్థానికులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉలిక్కి పడ్డారు.


వీటిని వాడి పడేసిన ఐస్ క్రీమ్ పుల్లలు, తాగి పడేసిన శీతల పానీయాల వ్యర్థాలతో తయారు చేశారు.


కిచెన్‌లో వెలువడే వ్యర్థాలను ఈ డబ్బాల్లో పెట్టుకోవడం ద్వారా దశల వారీగా సేంద్రియ ఎరువుగా మార్చవచ్చని చెబుతూ..


విద్యుత్తు లేకుండా యంత్రం ద్వారా కుళ్లిపోయిన కూరగాయలను ఎరువులుగా మార్చుకోవచ్చని చూపిస్తున్న హైదరాబాద్‌కు చెందిన ప్రతినిధులు

వ్యర్థాలకు అర్థం.. అవగాహనతో సాధ్యం

నిత్య జీవితంలో అనేక రకాల వ్యర్థాలు పోగవుతుంటాయి. అందులో కొన్ని ప్లాస్టిక్ వ్యర్థాలు కాగా.. మరికొన్ని కూరగాయలకు సంబంధించినవి ఉంటాయి. వ్యర్థాలతో అందమైన వస్తువులు తయారు చేసి ఔరా అనిపించారు పలువురు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అస్కి(అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా) వారి సహకారంతో ఘన వ్యర్థాల నిర్వహణపై ములుగు రోడ్డు సమీపంలోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో కొన్ని ప్రదర్శనలను సంబంధించిన చిత్రాలివి. – ఈనాడు, హనుమకొండ

ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సమీక్షించాలి


మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్

నర్సంపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా తీసుకొచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సమీక్షించాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్.ప్రభాకర్ డిమాండ్ చేశారు. నర్సంపేటలో శనివారం జరిగిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లపై పునఃసమీక్షించి ఎస్సీ, ఎస్టీ జన గణన మాదిరిగా ఓసీల జన గణన చేసి వారి జనాభా దామాషా ప్రకారం పేదలకు మూడు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు భద్రయ్య, రమేశ్, విజయ్‌కుమార్, వీరన్న, రఘుపతి, నీలయ్య, పరమేశ్, మల్లేశం, సాగర్ పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికడదాం

నెక్కొండ, న్యూస్‌టుడే: మానవ అక్రమ రవాణాను కలిసికట్టుగా అరికడదామని శ్రీధరణి స్వచ్ఛంద సంస్థ సభ్యులు అన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం మానవ అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మానవహారం ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగారావు, ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు శోభారాణి, రమేశ్, సౌజన్యన్, శ్వేత, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నిరసన

నర్సంపేట, న్యూస్‌టుడే: బోధన రుసుం, ఉపకార వేతనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నర్సంపేటలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ దేవేందర్ నేతృత్వంలో విద్యార్థులు భిక్షాటన చేశారు. దుకాణాల వద్దకు వెళ్లి భిక్షాటన చేశారు. దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమంపై ప్రభుత్వం వివక్ష చూపుతోందన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం


ఉప్పరపల్లిలో అఖిల్ కుటుంబానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలు అందజేస్తున్న బాధ్యులు

చెన్నారావుపేట, న్యూస్‌టుడే: చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన గుల్లపల్లి కుమారస్వామి-మమత దంపతుల కుమారుడు అఖిల్(22) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. గ్రామానికి చెందిన ఉద్యోగులు, వ్యాపారులు, వ్యవసాయదారులు వాట్సప్ గ్రూప్ ద్వారా రూ.62,083 సేకరించి అఖిల్ కుటుంబ సభ్యుల పేరిట తపాలా కార్యాలయంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. సంబంధిత పత్రాలను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రూపు వ్యవస్థాపకుడు దేవేందర్, బాధ్యులు రమేష్, వెంకన్న, కుమార్, సాంబరెడ్డి, రాజారాం, మధుకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : గుండ్రపల్లికి చెందిన సూత్రపు మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2008-2009 విద్యా సంవత్సరంలో ఆయనతో కలిసి పదో తరగతి చదివిన విద్యార్థులు మహేష్ కుమార్తెల పేరిట ఎస్‌బీఐలో రూ.55 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. డిపాజిట్ పత్రాలను శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. సలీం పాష, రాము, రాజేష్, విజయ్, సందీప్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక


ఎండీ మతిన్

ఖానాపురం, న్యూస్‌టుడే: ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లోని సైనిక్ పాఠశాలలో 12వ తరగతి చదువుతున్న ఎండీ మతిన్ జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సురేందర్, డైరెక్టర్ శ్రీనివాసస్వామి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచాడన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు న్యూదిల్లీలో జరగనున్న ఎస్‌జీఎఫ్‌ఐ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు.

'రైతులను మోసం చేయడం దారుణం'

నర్సంపేట నియోజకవర్గం

నర్సంపేట, న్యూస్‌టుడే: ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం నర్సంపేటలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తామన్నారని, ఇప్పుడు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఖరీఫ్ సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం సిగ్గుచేటన్నారు. రైతులను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.

'పురపాలికలో మాదన్నపేటను విలీనం చేయొద్దు'


ఎమ్మెల్యే మాధవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు

నర్సంపేట, నర్సంపేట రూరల్, న్యూస్‌టుడే: నర్సంపేట మున్సిపాల్టీలో మాదన్నపేట గ్రామాన్ని విలీనం చేయొద్దని కోరుతూ శనివారం మాదన్నపేట గ్రామస్థులు అఖిలపక్ష కమిటీగా ఏర్పడి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కమిటీ నాయకులు మాట్లాడుతూ వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసే, కూలీల ఉపాధికి గండికొట్టే విలీన ప్రక్రియను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ సర్పంచులు సాంబయ్య, సుదర్శన్, చంద్రమౌళి, అఖిలపక్ష కమిటీ నాయకులు రవి, సదానందం, రాజమౌళి, సామ్రాజ్యం, నూతన్‌కుమార్ రాజు, మల్లేశ్, సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న చేనేత వస్త్ర ప్రదర్శన



ఎన్జీవోస్‌కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్ర హ్యాండ్‌లూమ్ ఎక్స్‌పో ఆధ్వర్యంలో హనుమకొండ ఎన్జీవోస్‌కాలనీ రోడ్డులోని రెడ్డి మ్యారేజీ హాల్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాలు ఆకట్టుకుంటున్నాయి. ఉత్పత్తిదారుల చేత నేరుగా తయారు చేసిన బెడ్‌షీట్స్, టవల్స్, డ్రెస్ మెటీరియల్స్, పీతాంబరి, పోచంపల్లి, మంగళగిరి, వెంకటగిరి, గద్వాల్‌చీరలు ప్రదర్శనలో అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 21 వరకు ప్రదర్శన కొనసాగుతుందని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

మట్టెవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం వరంగల్ ప్రభుత్వ మహిళ కళాశాలలో జరిగిన 'ఫ్రెషర్స్ డే' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ భవన నిర్మాణానికి రూ.28 కోట్లు కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

ముగిసిన స్పోర్ట్‌మీట్


విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో కమాండెంట్ రామ్‌ప్రకాష్, అధికారులు

మామునూరు, న్యూస్‌టుడే: మామునూరు టీజీఎస్పీ 4వ బెటాలియన్‌లో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2024 ముగిశాయి. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, తగ్ ఆఫ్ వార్, హై జంప్, షటిల్, లాంగ్ జంప్, క్యారమ్స్, చెస్, 100, 400 మీటర్ల పరుగు పందేల్లో క్రీడాకారులు హోరాహోరీగా తలపడ్డారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శనివారం ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో కమాండెంట్ రామ్‌ప్రకాష్ చేతుల మీదుగా బహుమతులు అందించారు. అసిస్టెంట్ కమాండెంట్‌లు కృష్ణప్రసాద్, శ్రీనివాసరావు, వీరన్న, ఆర్ఐలు శోభన్, రాజిరెడ్డి, రమేష్, రవి, కిరణ్, సర్వర్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, అశోక్, కృష్ణ పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో తల్లీకొడుకుల మృతి



విజయ, విక్రమ్(పాతచిత్రాలు)

ఖానాపురం,న్యూస్‌టుడే: అనుమానాస్పద స్థితిలో తల్లీకొడుకులు మృతి చెందిన సంఘటన ఖానాపురం మండలం బుధరావుపేటలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. . బుధరావుపేటకు చెందిన గిరగాని శ్రీనుకు ఇద్దరు భార్యలు. చిన్న భార్య విజయతో గొడవలు రావడంతో ప్రస్తుతం అదే గ్రామంలో పెద్ద భార్యతో కలిసి ఉంటున్నారు. విజయ (46) తన కుమారుడు విక్రమ్ (21)తో కలిసి బుధరావుపేటలో భర్త ఇచ్చిన వేరే ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో విజయ, విక్రమ్‌లు మద్యానికి బానిసలయ్యారు. విక్రమ్ నర్సంపేటలోని ఓ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్నాడు. శనివారం మధ్యాహ్నం ఇంట్లో విగత జీవులుగా పడి ఉన్న తల్లీకొడుకులను ఇరుగు పొరుగు వారు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని దుగ్గొండి సీఐ సాయిరమణ, ఎస్సై రఘుపతి పరిశీలించారు. తల్లీకొడుకుల మృతికి కారణాలు తెలియరాలేదని, విచారణలో తెలుస్తాయన్నారు. మద్యం వ్యసనంతో ఆరోగ్యం చెడిపోయి విక్రమ్ మృతి చెంది ఉండొచ్చని, కొడుకు మరణాన్ని తట్టుకోలేక గుండెపోటుతో విజయ మృతి చెంది ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు.

చుట్టంగా వచ్చి.. తిరిగిరాని లోకాలకు..


అబ్దుల్‌ఖాదర్ (పాత చిత్రం)

నర్సంపేట, న్యూస్‌టుడే: దసరా పండగకు చుట్టంగా మామ ఇంటికి వచ్చిన యువకుడు.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన నర్సంపేటలో జరిగింది. స్థానిక ఎస్సై రవికుమార్ కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్‌ఖాదర్ (21) దసరా పండగ సందర్భంగా నర్సంపేటలోని తన మామ మహ్మద్ అబ్దుల్ గులాంఖాన్ ఇంటికి వచ్చాడు. శనివారం పట్టణంలో ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పురపాలిక కార్యాలయం ఎదుట ఓ కారు వెనుక నుంచి ఢీకొట్టింది. అబ్దుల్‌ఖాదర్ డివైడర్‌పై పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి మామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

పర్వతగిరి, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ ఒకరు మృతిచెందిన ఘటన శనివారం మండల పరిధిలో చోటుచేసుకుంది. వడ్లకొండ గ్రామానికి చెందిన మల్యాల రవి(40) ఈ నెల 12న పర్వతగిరి పెట్రోల్‌పంపు సమీపంలో ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. రవిని చికిత్స నిమిత్తం మొదట వరంగల్‌కు, అనంతరం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతుడు రవికి భార్య స్వప్న, కుమార్తె భాను, కుమారుడు అభి ఉన్నారు. మృతుడి అన్న దేవేందర్ శనివారం పర్వతగిరి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

(c) eenadu